# సీతారత్నం - ఊహాతీతం

— ఎం.ఆర్. ప్రసాద్



రాధ నవ్వింది.

విలాసంగా వాలు జడ వెనక్కి విసిరేసి, కళ్ళు మిల మిల లాడిస్తూ, కిసుక్కున నవ్వింది.

మండిపోయింది నాకు!

* * *

అతివల నవ్వులు అనేక రకాలు.

- చిటెల్లతల్లా తొలి వలపు చిగిరించేవి.
- సొంపు జిగీషల సొగసు పిపాసలు రేపేవి.
- రసరమ్య రాగసుధల రసార్ణవమయ్యేవి.
- హిమజ్వాలల్లా విరహ జ్వాలల రగిలించేవి.

ఆపై, లావణ్యాన్ని రంగరించుకున్నా, ఎత్తి పొడుపుతో ఉడికించేవి! ఈ చివరి కోవకు చెందినదే రాధ నవ్వు.

రాధ మా ఇంటి వ్యాజకళ్యాణి.

కోరి కళ్యాణ మాడిన సురభామిని.


ఈ అచ్చరచాన నవ్వుల పువ్వుల రవ్వలు, నన్ను ఎన్నోసార్లు-

రగిలిస్తాయి.

ఉడికిస్తాయి.

వొళ్ళు మండేలా చేస్తాయి!

అప్పుడెప్పుడో ఓ కవి పుంగవుడి శ్లోకం- సీతారాములు ముత్యాల తలంబ్రాలు పోసుకుంటున్న దృశ్యవర్ణన చదువుతోంటే, నాకో సందేహం వచ్చింది. సీతాదేవి దోసిట్లో ఎర్రగాను, శ్రీరాముడి తలపై పడ్డప్పుడు తెల్లగాను, స్వామి వారి దేహంపై దొరలినప్పుడు నీలంగాను అగుపించాయట ముత్యాలు. సీతాదేవి పాణిపల్లవాలు చిగురుటాకుల్లా అరుణిమను సంతరించుకున్నందున ఆమె దోసిట్లోని ముత్యాలు ఎర్రగాను, నీల మేఘ శ్యాముడైనందున ఆయన వొంటిపై ముత్యాలు నీలంగాను మారటం సహజంగాను, గొప్పగాను తోచినా, శ్రీరాముడి తలపై బడ్డప్పుడు ముత్యాలు నల్లగా కాక, తెల్లగా ఎందుకగుపించాయని డౌట్ వచ్చింది నాకు. శ్రీరాముడి తల అప్పటికే ముగ్గుబుట్టలా నెరసిందని కవి గారి భావమా లేక మరేమైనా చమత్కారమా అన్న అనుమానం వేసింది.



ఆ అనుమానాన్ని వెళ్ళగక్కినప్పుడు,

ఇలానే నవ్వింది రాధ!

సాంప్రదాయానికి అనుగుణంగా శ్రీరాముడు తెల్లటి, మెత్తని రుమాలును భాషింగంతో తలకు చుట్టుకున్నాడనీ- నాకా మాత్రం తల కెక్కలేదనీ సీతారాముల కళ్యాణాన్ని రెండు కళ్లా వీక్షించినట్టు చెప్పి, అపహాస్య మాత్రపు దరహాస చంద్రికల నొలకబోసి, తనివి తీరక,


కిసుక్కున నవ్వింది.

అప్పుడు,

మండిపోయింది నాకు.

ఇప్పటి వొళ్ళు మంటకి కారణం- ఆమె, మా కళాసమితికై నేను వ్రాసిన హాస్య నాటిక చూసి నవ్వటమే! హాస్య నాటిక చదువుతూ నవ్విందంటే కోపం బదులు సంతోషం కలిగేది. కానీ, మొదటి పేజీ తీసి, పాత్రల వివరణ చూస్తూ నవ్విందంటే, అది నే వ్రాసిన హాస్య నాటికని అపహాస్యం చెయ్యటమే!

ఈమె వాలు జడ విసరెయ్యక ముందు,



విసరేసి కిసుక్కుమనటానికి కొద్ది రోజుల క్రితం,

మిత్రబృందం ఫక్కుమంది!

మిత్రబృందం అంటే, మా కాంపౌండ్‌లోని ఇళ్లలో వుండే పేకాట బృందం. అమృతం, రామారావు, సుధాకరరావు, శాస్త్రి, అవధాని అనబడే అర్భనాకారి అడ్డ గాడిదలు! అసలు వీళ్ల మూలంగానే ఈ గొడవల్లో ఇరుక్కోవాల్సి వచ్చింది కళా సమితి వార్షికోత్సవాలకి నాటిక వేద్దాం అన్నారు. ''సుబ్బావ్ నాటిక వ్రాయవోయ్'' అన్నారు. ఖర్మ కాలి వ్రాశాను! మొదటి రోజు రిహార్సల్స్ రూమ్‌లో, చదివి వినిపిద్దామని వ్రాత ప్రతి తీగానే, నా చేతుల్లోంచి దాన్ని లాగేసుకుని, నాటిక టైటిల్ చూసి, ఒకళ్ల మొహాలు ఒకరు చూసుకుని, నా మొహం మీదే విరగబడి నవ్వేశారు!

నన్ను చూస్తే జాలేస్తుందని అన్నాడు అమృతం.

''పిచ్చి వాళ్ల మధ్యలో'' అన్న టైటిల్ బాగు లేదన్నాడు రామారావు.

''ఎవరా పిచ్చివాళ్ళు- ఆడియెన్సా లేక మనమా?'' అని సందేహపడిపోయి ప్రేక్షకులకీ ఇలాంటి సందేహమే వచ్చి, తేల్చుకుందికి పిచ్చి వాళ్లలా రాళ్ళు రువ్వగలిగే ప్రమాదం వుందన్నాడు అవధాని.

''స్టేజి డైరెక్షన్ పేజీడు తగలెట్టడం దేనికీ- ఈ స్టేజీ హంగామా లేకపోతే నాటిక వెయ్యలేమా, లేక వేసినా బాగుండదా?'' అని ప్రశ్నించి, అదంతా డైరెక్టర్ చూసుకుంటాడని తేల్చేశాడు శాస్త్రి. .

''మన నాటికకి నేనే కదరా డైరెక్టర్ని'' అని నేను విస్తుబోతోంటే ''నో జోక్స్ ప్లీజ్'' అన్నాడు సుధాకరరావు.

ఆ రోజున,

నాటికని కించ పరిచేలా,

కిచకిచలాడింది మిత్రబృందం!

ఈ రోజున,

అదే ధోరణిలో ఈవిడ,

కిసుక్కుమంటోంది!

''ఎందుకా అర్థంలేని నవ్వు?'' అన్నాను.

నవ్వుల స్వాతి జల్లు విరజిమ్ముతూనే, ''మీ నాటికలో డాక్టర్, నర్స్, దుర్యోధనుడు, మార్క్ ఎంటోనీ, హిట్లర్ ఇత్యాది పాత్రలున్నాయి కదా! ఈ కాంబినేషన్‌కి మరో పాత్ర తోడవుతే ఎంత బాగుంటుందోనని ఆలోచిస్తున్నాను'' అంది రాధ.

''ఏమిటా పాత్ర? వంటింట్లోదేనా?'' అన్నాను.

''కాదు. ఇంట్లోదే!''

''అంటే?''

''ఓ దెయ్యం పాత్ర!''

మనింట్లో దెయ్యాలు భూతాలు ఎక్కడున్నాయని అడుగుదామనుకున్నాను గానీ ఆ వచ్చే సమాధానం ''మీరే'' అని అయి వుండవచ్చునని, ఆవేశాన్ని అణుచుకుంటూ, పడక కుర్చీలో కూలబడి ఆమెకేసి తేరిపార జూశాను.

డబల్‌కాట్ ఫోమ్‌బెడ్‌పై బోర్లా పడుకుని వుంది. పొత్తైన వాలుజడ భుజాలపై నుండి, మంచం మీదుగా నేలని ముద్దిడుకొంటోంటే, కాళ్లని నెమ్మదిగా అటూ యిటూ ఆడిస్తూ,

చెక్కిలికి చెయ్యి ఆన్చి, దిండుపైని వ్రాత ప్రతి మాస్తూ ముసి ముసి నవ్వులు చిందిస్తోంది రాధా దేవి! ఆమె కట్టుకున్న తెల్లటి, పల్చని సిల్కు చీర మోకాళ్ల దాకా జారిపోయి వుంది! పచ్చని పాదాలు కాంతులు విరజిమ్ముతున్నాయి. విశాలమైన కళ్ళు, కొటేరేసిన ముక్కు, చిన్న మూతి, ఎర్రని పెదాలు- వీటన్నింటికీ తోడు ఆమె పెట్టిన ఫోజు ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి. ఈ అందాన్ని చూసే కదా నేను మోసపోయింది అనిపించింది. మొహం చూస్తుంటే మాటలు రాని ముగ్ధ అనిపించింది అప్పట్లో! కానీ అందమైన పిల్ల చూపుల్లో ఊపులు, మాటల్లో జోరు వున్నాయని తెలిసి వచ్చేసరికి, ముహూర్తం దాటిపోయింది. మూడుముళ్ళూ పడిపోయాయి! తీగ పువ్వొత్తిలా ఆమె మరోమారు నవ్వులు విరజిమ్మే సరికి, యుద్ధానికి సంసిద్ధుడినై,

"చూడు రాధా, నిజంగా దెయ్యాలు వున్నా యంటావా" అని నిలేశాను.

"లక్షణంగా వున్నాయి" అంది.

"ఎక్కడున్నాయి?"

"బాగుంది! మునుపు ప్రహ్లాదుడిని హిరణ్యాక్షుడు దేవుడెక్కడ అనడిగితే ఇందుగల డందు లేడడని సందేహము వలదంటూ పద్యం చెప్పాడుట. అలానే దెయ్యాలూనూ!"

"దేముడికీ, దెయ్యానికీ కలపకు. ఏదైనా సాక్ష్యం వుందా?"

"లేకేం బోలెడు! వివరంగా కావాలంటే, బోర్లే మొనాస్టరీ భవనం గురించి, వైట్ హౌస్ లోని లింకన్ దెయ్యం గురించి, ఫ్లోరిడా బీచ్‌లో మాయమైన విమానాల గురించి, టెక్సాస్ టి.వి.లో దర్శన మిచ్చిన భూతాల గురించి చెప్పాల్సి వస్తుంది. హారీ ప్రైస్ పరిశోధనల గురించి, డెవిన్ విట్లే రచన గురించి వివరించాల్సి వస్తుంది"

"నువ్వా సోది మొదలిడితే, నేను ప్రొఫెసర్ అలెన్ ఫిషర్, ఆర్లాండో మిల్లర్, డాక్టర్ కోవూర్‌ల గురించి మాట్లాడాల్సి వస్తుంది!"

"పోనివ్వండి. జాతీయాలే పలుకుతాను. ఒకటి మన సామెతలు"

"సామెతలా!"

"అవును. దుట్టమై వచ్చి దెయ్యమై పట్టాడనీ, దెయ్యాల చేతుల్లో బిడ్డలు బ్రతుకుతాయా- ఇత్యాదులు"

"అన్ని సామెతలూ జీవిత దర్పణాలు కాలేవు"

"అని మీ అభిప్రాయం! రెండు- మా బామ్మ, అమ్మమ్మలు దెయ్యాలు వున్నాయని చెప్పారు కాబట్టి."

"ఇది మూఢత్వం. వారి మాటలు నమ్మాల్సిన అవసరం లేదు."

"అదేమిటీ, పెద్దవారి మాటలు శిరోధార్యాలు. మనం ఫలానా రోజున పుట్టామని అమ్మ, అమ్మమ్మలు చెబితే నమ్మటం లేదూ? ఇపుడా ఫాలాక్షుడే దిగివచ్చి నువ్వా రోజున పుట్టలేదంటే నమ్ముతామా? పోతే, చారిత్రాత్మక ఉదాహరణలు కూడా వున్నాయి. విజయనగర చరిత్రలో కేరళ దేశంపైకి యుద్ధానికి వెళ్లిన రామరాజ విఠలుడి సైన్యం, అక్కడి మంత్రవాదుల వల్ల, దెయ్యాల వల్ల ఛిన్నాభిన్నం అయిందిట!"

"అలానా పాపం! అదంతా ఫాదర్ జేవియర్ అనే ఓ క్రిస్టియన్ ఫాదరీ ఎత్తనీ, వింత వేషాలు ధరించిన ఫాదరీలను చూసి దెయ్యాలనుకోవటంతో చిక్కు వచ్చిపడిందని, విజయనగర చరిత్ర వ్రాసిన సాలిటోర్ పొరబడ్డాడులా వుంది!"

"వ్యంగ్యం అక్కర్లేదు- ఎవరి భాష్యం వారిది. చరిత్ర వదిలేసినా వాఙ్మయాలు వున్నాయి. యక్ష గంధర్వ కిన్నెర కింపురుషుల్లా, వాఙ్మయాల్లో భూత ప్రేత పిశాచాలు చోటు చేసుకున్నాయి!"

"నాన్సెన్స్! నువ్వన్నదే నిజమవుతే యక్ష గంధర్వుల కథల్లా, దెయ్యాల గూర్చి భారత కర్తలు ఎందుకు వ్రాయలేదు?"

"మీరో ప్రొఫెసర్ ష్పూనర్‌లా వున్నారు! దుర్యోధనుడి ప్రాయోపవేశం గుర్తుకుతెచ్చుకోండి. రాత్రి అతన్ని తమ దగ్గరకు తెప్పించుకున్న ప్రేతాలేమై వుంటాయి?"

"పుక్కిటి పురాణాలై వుంటాయి. విమర్శకా జ్ఞానం, పరిశీలనా శక్తీ లేని మధ్యలో దూరిన మిడి మిడి రచయితల కలాల్లోంచి జారి పడి వుంటాయి. కాదు కూడదంటే, అవి ఏ దార్లోంచి వచ్చాయో, ఆ దారీ నువ్వే చూపెడితే బాగుంటుంది" అన్నాను, డాగ్మాని ఖండించడానికి డాగ్మానే ఆశ్రయిస్తూ!

అప్పుడు,

మళ్లీ నవ్వింది రాధ-

జల్లున కురుస్తున్న తుషార బిందువుల్లా అల్లిన మేను సోకే మలయానిలంలా! అటు తరువాత, ఆ నవ్వుల నయాగరాని ఆపుకుంటూ, కళ్ళు త్రిప్పి, పెదవి విరచి ఆశ్చర్యాన్ని మిళితం చేస్తూ, "ఇంతటి కన్నులుండ తెరువెవ్వరి వేడెదవు భూసురేంద్రా?" అంది రాగయుక్తంగా.

"హఠాత్తుగా ఈ వరూథుని ఎక్కడ్నుంచి వచ్చింది?" అన్నాను.

"విమర్శకాగ్రేశ్వరులైన శ్రీ సుబ్బారావు కోసం పుట్టుకొచ్చింది" అంది రాధ.


అప్పుడామె నాకు నిజంగా వరూథినిలా కనిపించింది.

నేను మాయా ప్రవరాఖ్యుడినైపోయాను.

"మంచిదే! సంవత్సరానికి ఒకసారి మొగుడి పేరు పలకాలిట" అంటూ ఆమె కేసి నడిచాను.

"దూరం! దూరం! విమర్శకాగ్రేసరులు అమాంతంగా శృంగారంలో జారిపోతే ఎలా? ఎలానూ దిగజారారు కాబట్టి చెబుతున్నాను వినండి. భార్యని కూడా సంవత్సరానికోసారి అమ్మా అని అనాలిట!"

వెటకారంగా అడిగాను, "ఏ శాస్త్రంలో వుంది?" అని.



"అన్నింటికీ శాస్త్రాలు వెతుక్కుంటే ఎలా? శృంగారంలో ఎన్నో చోట్లు విస్సన్న చెప్పిందే వేదం అవుతుంది!"

"రాధా, విషయం ఎగగొట్టి నీకు అనువైన విధంగా టాపిక్ మార్చేస్తున్నావు. నీకా నేర్పు వుందని నాకు తెలుసు గానీ, సింహాన్ని సింహం గుహలోనే ఎదిరించాలి చేవ వుంటే"

చిలిపిగా చూసింది రాధ. "సింహాన్ని గెలవటం చాలా తేలిక" అంది.

"ఎలా?"

"ఆ సింహానికి ముందు నర అనో, గ్రామ అనో రెండక్షరాలు తగిలించేస్తే సరి"

"ఏడ్చినట్లుంది! మర్యాదగా వాదనలో ఓడి పోయావని ఒప్పేసుకో! నా నాటికలో దెయ్యాన్ని ఇరికించటం జరగదు"

"ఎందుకూ? మేక్‌బెత్‌లోను, హామ్లెట్‌లోను గోస్ట్స్ లేవా? ఆ నాటకాలు వ్రాసిన షేక్స్పియర్ కంటే గొప్పవాళ్లా మీరు?"

"అవన్నీ కల్పితాలు. కథలు, కాకరకాయలు సాక్ష్యాలు కాలేవు!"

"అలానా పాపం! మరవుతే బండి వెంకన్న సంగతేమిటంటారు శ్రీవారూ?" అంటూ దీర్ఘం తీసింది రాధ — పింగళి సూరన్నగారి పేకిలా!

*　　*　　*

బండి వెంకన్న!

మా వాదనలోకి హఠాత్తుగా జొరబడి, నన్ను చిత్తుగా ఓడ్రా కొట్టించిన ఈ బండి వెంకన్న బధహోర్‌లా కనబడ్డాడు నాకు. అసలు తప్పు నాదే — లేకపోతే బండి వెంకన్న ఉదంతం ఈవిడ కెందుకు చెప్పాలి నేను?

విషయం చాలా చిన్నది.

ఏదో పని వుండి, ఊరికి పదిమైళ్ళ దూరంలో వున్న పల్లెకి వెళ్ళాను నేను కొద్ది రోజుల క్రితం. పని ముగించుకుని హైరోడ్లోకి వచ్చేసరికి రాత్రి పది దాటిపోయింది. నా ఖర్మ కొద్దీ బస్సుల స్ట్రైక్ ఒకటి! నడుస్తూ వచ్చే ఓపిక లేక దార్లో పోతున్న ఓ ఎడ్లబండివాడిని బతిమాలి వాడి బండి ఎక్కాను. వాడే బండి వెంకన్న! దారమ్మట ఏదో వాగుతూనే వున్నాడు. పుచ్చపువ్వులాంటి వెన్నెట్లో, నల్లగా మెరిసిపోతున్న తారుబాట మీద గిత్తలు గలగలా మువ్వల శబ్దం చేస్తోంటే, లల్లాయి పదాలు, పాండు రంగడి భజనలూ పాడాడు. నా గురించి అడిగాడు. తన గురించి చెప్పాడు. సొంతవూరు "ఖాతిరి" నుంచి "పామిడి"కి వెళ్ళి మేనమామ ఇంట్లో చాప్ప వేసి వస్తున్నానని చెప్పాడు.

## నేనూ... తనూ

ఒక శిథిల స్వప్న సౌధంలో
నేనూ తనూ!
తనూ వీణపై తెగిన రహస్తంత్రి
మా యిద్దరి మధ్యా!

పద చిత్రం దొరకని పద్య పాదంలా
ఆమె నా వంక చూస్తుంది
రెప్పల్లేని రాత్రిని కలవరించే
కలల ఖాళీ పాత్రలా ఆమె ముందు నా
హృదయం పరుచుకుంటుంది

ఎంతగా వేదన చెందిందో, విలపించిందో
తెలీదు కానీ ఆమె చూపుల నిండా
ఒక నిశా నిరాశా సంగీతం
ఎంతగా కల వలచిందో, ఆశల హాయాల
విహరించిందో
తెలీదు కానీ... నా హృదయమంతా
ఒక నిర్లిప్త మౌన నిర్నిద్రాగానం

మాట్లాడుదామంటే
గొంతు పెగిలిరాదు
మనసు విప్పుదామంటే
మనిషి లోపలి మనిషితనం అడ్డు తొలగదు

ఒక ప్రాక్తన స్పర్శ
మా తలలపై తూగాడుతుంది
ఒక ప్రాచీన శారిక
రెక్కలురాల్చుకుని మా ముందు మరణయాతన
పడుతుంది

ఏం గుర్తుకు వస్తుందో, మరి
హఠాత్తుగా ఆమె లేచి అలా వెళ్లిపోతుంది
నా చుట్టూ
ఒక మహా శూన్యాన్ని మిగిల్చి
నా మనసంతా
ఒక మహాశ్రు బిందు సంతోషాన్ని రగిల్చి

— వంశీకృష్ణ

ఊరు చేరేదాకా వాడు పాటలు పాడటం, నేను సిగరెట్లు కాల్చటం మినహా మరేం జరగలేదు. ఊరి దగ్గిర దిగి, వెళ్ళొస్తానని చెప్పి, ఇంటి దారి పట్టాను. తీరా ఇరవై గజాలు నడిచాక వాడికేమైనా ఇస్తే బాగుండుననిపించింది. ఊర్లోకి దారి తీస్తున్న రోడ్లోంచి వెనుదిరిగి, వేగంగా నడుస్తూ మెయిన్ రోడ్ చేరుకున్నాను. బండి వెడుతున్న వేపుకి తిరిగి చూశాను.

ఎడ్లబండి కనబడలేదు!

ఆశ్చర్యం వేసింది. కాలి నడక కంటే నెమ్మదిగా సాగుతున్న బండి, కనుచూపు మేర దాటి పోయిందా?

రోడ్లో వెడుతున్న ఓ సైకిలిస్టుని బతిమాలి, అతన్ని వెనకాల కూర్చోబెట్టుకుని, వేగంగా తొక్కుతూ ముందుకు వెళ్ళాను — రెండు కిలోమీటర్లు.

బండి ఎక్కడా కనబడలేదు!

డబుల్స్ తొక్కటంతో ఆయాసం వచ్చింది. అప్పటికి ఊర్లోకి మరో రాస్తా — స్వతం రోడ్డు దాకా వచ్చేశాను. సైకిల్ దిగి, సైకిల్ వాలాకి థ్యాంక్స్ చెప్పి, వీడూ మాయమైపోతాడా అన్న అనుమానంతో, అప్పుడప్పుడూ వెనుదిరిగి చూస్తూ, ఇంటి దారి పట్టాను.

రోడ్లోని బండి, బండి వెంకన్నా ఏమైపోయారో, ఎలా మాయమయ్యారో అన్న ఆలోచన నన్ను సతమతం చేస్తోంటే, ఇంటి తలుపు తెరచి, ఇంత ఆలస్యమేమిటని అష్టోత్తరం చదువుతున్న ఈ సుర భామిని వాగ్ధాటి మళ్ళించటానికి, విషయం విడ మర్చి చెప్పాను.

అది నేను చేసిన పొరబాటు!

అప్పట్లో రాధ బామ్మగారు మా ఇంట్లో వుండడం నా గ్రహపాటు!

విషయం విన్నాక, "బండి వెంకన్న దెయ్యం" అంది రాధ! లేకపోతే ఎలా మాయమవుతాడని అంది. వాడిని ముట్టుకుని చూశారా అనడిగింది. మిమ్మల్ని మీరు గిల్లుకున్నారా అని గిల్లి కజ్జా పెట్టుకుంది. అర్ధరాత్రి, అపరాత్రి అడ్డాలు తిర గటం మంచిది కాదంది.

"అది మగ దెయ్యం కావటంతో సరిపోయింది. లేకపోతే నీ గతేమిటయ్యేదే సీతా!" అంటూ వాపో యింది బామ్మ.

ఇది మరో మిస్టరీ! రాధని బామ్మ 'సీతా' అని ఎందుకు పిలుస్తుంది? దీని వెనకనున్న నిగూఢ రహస్యమేమిటి? సూటిగా విషయం చెప్పమని రాధని అడిగితే, గర్వంగా నవ్విందేకానీ సమాధానం ఇవ్వలేదు. సీతా అని పిలిచినంత మాత్రాన, ఈవిడ ఎందుకింత గర్వపడిపోవాలో అర్థంకాదు! "సీత పేరు పెట్టుకుంటే కష్టాలపాలవుతారట, సీతా అని పిలవకండి బామ్మగారూ" అంటే, "అది మోహినీ పిశాచమై నిన్నెత్తికెళ్ళుంటే నా సీతకి నిజంగానే కష్టాలు వచ్చివుండేవి నాయనా!" అని విలవిల్లాడి పోయింది బామ్మ.

"ఈ శ్రీరామచంద్రుడి నెవరూ ఎత్తుకెళ్ళ

రుతే బామ్మా'' అంది రాధ.

మండిపోయింది నాకు! నా అందాన్ని రాధ వెక్కిరించటం నచ్చలేదు. నేను నలుపన్న సంగతి పెళ్ళికి ముందుగానే తెలుసుగా! మళ్ళీ మళ్ళీ గుర్తుచేసి దెప్పటం దేనికీ?

ఉడుకుబోతుతనాన్ని నొక్కిబట్టి ''నలుపు నారాయణుడు మెచ్చు'' అన్నాను.

''అంటే నల్లగా వుండేవారిని నారాయణుడు మెచ్చుకున్నాడనా?'' అంటూ నిలేసింది ఎవర్ రెడీ వ్యాజ కళ్యాణి.

''కాదు.''

''ఏమిటి కాదు! మీ సామెత ప్రకారం లక్ష్మీదేవి నల్లగా వుండాలి! సత్యాదేవీ, సీతాదేవీ నల్లగా వుండాలి!''

''అదేం కాదు. శ్రీరాముడు నలుపు. శ్రీకృష్ణుడు నలుపు. నారాయణుడి అన్ని అవతారాల్లోనూ నలుపుకి ప్రాముఖ్యత వుంది. అంచేత నలుపు నారాయణుడు మెచ్చు అన్నారు.''

''అవుతే, ఆ సామెత తప్పు! నలుపు నారాయణి మెచ్చు అని వుండాలి''

''ఎందుకని?''

''సీతాదేవీ, సత్యాదేవీ నల్లని వాళ్ళనే పెళ్ళాడారు కాబట్టి.''

''ఇంతకీ నువ్వు సీతాదేవివా? సత్యాదేవివా?''

అప్పుడు,

ఆకసంలో తళుకు తారలు మెరసినట్లు

దిగంతాలు సంధ్యారాగాలు దిద్దుకున్నట్లు

చల్లని మలయానిలం వీచినట్లు

వెన్నెల సోనలు కురిసినట్లు

స్నిగ్ధంగా రాధ నవ్వింది!

ఆ తరువాత, ఆ మందహాసద్యుతి నలావే పెదాల్లో అట్టిపెట్టుకుని, కళ్ళు మంచురేకులని

> ''పోలికలు''
>
> ''అదేంటి మామా! నీకు జైలుశిక్ష పడుతుందని భయపడ్తువుంటే దర్జాగా బయటకు వచ్చావు! అదెలా మామా!''
>
> ''అది నీ అదృష్టమే! నిన్న రాత్రి కొంత మంది నాయకుల్ని అరెస్ట్ చేసి తెచ్చారు. ఓ గంట తర్వాత పై నుండి ఫోన్ వచ్చింది వాళ్ళను విడిచిపెట్టమని. అంతే వాళ్ళ పోలికలు వున్న నన్ను కూడా విడిచిపెట్టారు పిచ్చి పోలీసులు'' అని గర్వంగా చెప్పాడు గజదొంగ గంగులు!!
>
> ''క్రోక్విల్'' —ఖమ్మం

దూసిపోస్తోంటే, ''బామ్మని అడగండి'' అంది అలవోకగా.

అప్పట్లో బామ్మని అడగటానికి కుదరలేదు. ఆవిడ, నేను పల్లె నుంచి తీసుకవస్తానన్న వేరుశనగ కాయల సంచీ గురించి ఆరా తీస్తోంది. బండిలో మర్చిపోయి వచ్చానన్నాను నేను. దెయ్యాలు పల్లీలు తింటాయా అనడిగింది రాధ. పోతే, ఉదయాన్నే వసార్లో వున్న సంచీని చూసి మూర్ఛబోయినంత పని చేసింది బామ్మ. బండిలో మర్చిపోలేదు, వసార్లో పెట్టి మర్చిపోయాను అన్నాను నేను. బండి వెంకన్న గాలిలో తేలుతూ వచ్చి వసార్లో వదలి వెళ్ళాడని అంది రాధ. అవి తినటానికి వీల్లేదంది బామ్మ. మా మిత్రబృందానికి పంచిపెట్టమని అంది రాధ — వాళ్ళు దెయ్యాల పాలబడితే ఫరవాలేదన్నట్లు!


ఈ గడబిడల్లో రాధ, సీత ఎలాగైందో తేల్చుకోలేకపోయాను నేను. బండి వెంకన్న మిస్టరీగానే మిగిలిపోయాడు. లాజికల్‌గా ఆలోచించి పరిశీలిస్తే, ఒకే పాజిబిలిటీ కనబడుతోంది. బండి వెంకన్న రోడ్లో నన్ను దింపాక, ముందుకు వెళ్ళక వెనుదిరిగి వుండాలి! అవుతే ఎందుకు వెనుదిరిగి వుంటాడు? — ఏ చర్నాకోలో, బండికి కట్టిన గిలకో పడిపోతే వెతుక్కోటానికి వెనుదిరిగాడా? లేక రోడ్డు ప్రక్కనున్న ఏ ఇంటి ఆవరణలోనికో బండి మళ్ళించాడా? ఊరు దాటిపోతానన్న వాడు అలా ఎందుకు చేస్తాడు? పైగా అక్కడెక్కడా ఇళ్ళు వున్నట్లు లేవే! — ఇహపోతే వెనుదిరిగి వుండటమే జరిగివుండాలి!


* * *

వేమమటుకు వెనుదిరగలేదు. మా నాటికలో దెయ్యం పాత్రని ఇరికించలేదు. రాధాదేవికి గర్వభంగం అయ్యేలా జోరుగా, హుషారుగా సాగిపోతున్నాయి మా రిహార్సల్స్. ఇంటికి వచ్చేసరికి రాత్రి పన్నెండవుతోంది కాబట్టి, ఇప్పుడు రాధ బామ్మ ఊర్లో లేదుగాబట్టి పనిమనిషి వరాలుని రాధకి తోడుగా ఇంట్లో పడుకోమన్నాను. పనిలో పనిగా, బామ్మగారిని రమ్మని రాధకి తెలికుండా ఉత్తరం వ్రాశాను. ఒకవేళ రాలేకపోతే, తను రాధని సీతా అని ఎందుకు పిలుస్తోందో విశదంగా వ్రాయమని పి.యస్.లో కోరాను.

ఒక వేపు మా రిహార్సల్స్ తారాస్థాయి నందుకొంటోంటే, కాంపౌండ్‌లోని మహిళామండలి చట్టసభ చేసి, వివాహితులైన మగవారు వారి సతీమణుల అనుమతి లిఖితపూర్వకంగా లేనిదే నాటకాల్లో వేషాలు వెయ్యరాదనీ, దీన్ని ఉల్లంఘించిన వారికీ, మంత్రపుష్పాలు — అక్షింతలు వేసి, అప్పడాల కర్రలు వాడాలన్న విప్లవ నిర్ణయాలు తీసుకున్న వార్తల పుకార్లు పుంఖాను పుంఖాలుగా వెల్లివిరిశాయి!

పులి మీద పుట్రలా మా కాంపౌండ్‌లో దెయ్యమొకటి వెలసింది! ఈ సంగతి రాధ చెప్పింది. రోజూ రాత్రి, గిలకలేని చేదుడు బావి ప్రక్కగా, జువ్వి చెట్టు నీడల్లో ఆ దెయ్యం దివ్యదర్శనం





అద్దు

"ఏరా, రాముా మన దేశం ఎందుకు ముందుకు పోవట్లే దురా?" అడిగాడు మాష్టారు.

"హిమాలయ పర్వతాలు అడ్డుగా వున్నందువల్ల సార్" చెప్పాడు రాముా.

- పద్మశ్రీ, మాణిక్యారం.

ఇస్తుందిట! విద్యుల్లతలా మెరసి, తృటిలో మాయ మవుతుందిట! కాంపౌండ్‌లో దెయ్యాలు తాండవ మాడుతోంటే, దెయ్యాల్లా అర్థరాత్రి దాకా మీ రిహార్సల్స్ ఏమిటని సాగదీసిందో రోజు పక్కింటి మామ్మగారు. పొరుగింటి పద్మావతి, ఇరుగింటి ఇందిర, ఎదురింటి హైమావతి — అర్థరాత్రి తరలి వచ్చిన మిత్రబృందాన్ని అప్పడాల కర్రలు లేకుం డానే, చొక్కా కాలర్లు పుచ్చుకుని వారీమణులని దెయ్యాల పాలుజేసి నాటకాలాడే మీరేం మగవారని నిలదీశారు ఒక రోజున! మా రిహార్సల్స్‌కి అడ్డు బడుతూ, కళాసమితి నాటిక పోటీల్లో బహుమతి నందుకునే అవకాశాన్ని దెబ్బతీయజూస్తున్న ఈ కాంపౌండ్ దెయ్యం సంగతి తేల్చుకొందుకి నిర్ణయం తీసుకుంది మిత్ర బృందం!

రాత్రి ఎనిమిదింటి కల్లా భోజనం అయిందని పించాము. డాబాపై పక్కలు వేసింది రాధ. రగ్గు తెచ్చింది కప్పుకోటానికి. ఆపిల్స్ తెచ్చింది తిన టానికి. నేను టార్చిలైటు, ఓ కర్ర, మా నాట కంలో వాడుతున్న పోలీస్ విజిల్ తీసుకుని డాబా ఎక్కి కూర్చున్నాను. తాంబూలం దట్టించి, టార్జి లైట్‌ని పీకి పోగులుపెడుతూ, కర్ర గట్టితనాన్ని పరిశీలిస్తూ కూనిరాగాలు తీస్తోంది రాధ.

రాత్రి పది దాటుతోంది.

నిండు పౌర్ణమి.

ఆహ్లాదకరమైన వాతావరణంలో జాబిల్లి పండు వెన్నెలని రాధ వొంటి రంగులో మేళవింప ప్రయత్ని స్తోంది. ఆకసంలోని చంద్రబింబం ఆమె వదన బింబంతో పోటీ పడజూస్తోంది. ఆమె నీలాల కనుల నీలిమ నలుముకుని వుంది ఆకాశం. ఆ కళ్ళ తళతళలని సంతరించుకున్నాయి నక్షత్రాలు. లేత మబ్బులు ఆమె ముంగురుల్లా నెమ్మదిగా చలిస్తు న్నాయి. పిల్ల తెమ్మెరలు ఆమె వొంటి సుగంధంలా వీస్తున్నాయి.

ఆ చల్లని వెన్నెలలో,
చక్కని పిల్ల సమీపంలో,
అందమె నాలో లీనమై,

ఆనందం గానమవటానికి బదులు — మనసు అహమిహలకి లోనై, అలజడుల పాలబడగా, కార్య భారాన్ని నాపై నెట్టి, తలుపులు బిగించుకుని పడు కున్న మిత్రబృందంపై కోపం ముంచుకవచ్చింది. మధ్యలో ముంచేస్తున్న నవ్వులతో మురిపెంగా రాధ అడుగుతున్న ప్రశ్నలు, మదనుడిని కాల్చిన ముక్కంటి మంటలు రేపుతున్నాయి!

"మీ నాటికలో హీరో పాత్ర మీరే ధరిస్తు న్నారా?"

"నీ కెందుకొచ్చిందా అనుమానం?"

"మిమ్మల్ని కాపలా బెట్టి, మీ మిత్ర బృందం గుర్రెడుతోంటేను!"

"మా నాటికలో హీరో - విలన్లూ లేరు."

"అదేమిటీ అందరూ హాస్యనటులేనా?"

"కాదు. కేరెక్టర్ యాక్టర్లు."

"మీ నాటికలోకి దెయ్యం దూకిందా?"

"దెయ్యాలు లేవన్నాగా."

"మరి మీ రెందుకు కాపలా కాస్తున్నారు?"

"దెయ్యానికి బుద్ధి చెప్పటానికి."

"లేని దెయ్యానికి బుద్ధి ఎలా చెబుతారు?"

"కర్రతో."

"ఇది ఏ మాంత్రికుడు ఇచ్చిన దండం?"

"నీకో దండం! నువ్వు మాట్లాడకు."

"దెయ్యాల్ని పట్టటానికి తాపసుల్లా ఇంత ఏకా గ్రత పూనాలా?"

"తపోభంగం చేస్తున్న అప్సరస ఎదురుగానే వుంది."

"మీ తపస్సు దెయ్యం కోసమా?"

"అవును."

"అది ప్రత్యక్షమయితే ఏం చేస్తారు?"

"వరాలు అడుగుతాను. సరా?"

"ఏమని?"

"నా పెళ్ళాం నోరు కట్టెయ్యమని."

"దెయ్యాన్ని చూస్తే నోరు తెరుచుకోవాల్సి వస్తుందండీ!"

"నువ్వు నోరు తెరిస్తే ఇంకెక్కడి దెయ్యం! పొగగా మారి మాయమవుతుంది."

"మరి మీరు సీసా తెచ్చుకున్నారా?"

## హింసలేనిదే జరగదా

కాంగ్రెస్ స్వరాజ్యపార్టీలు తమ కార్య క్రమాలని ఎంత శాంతియుతంగా జరుపుతున్నా మధ్య మధ్యలో కొందరు దేశభక్తులు హింసాయుత చర్యలకు దిగడం బ్రిటీష్‌వారు సుభాష్ వంటి దేశభక్తుల్ని జైల్లో పెట్టి నిరంకుశమైన ఆర్డినెన్స్‌లు తేవడం దాంతో దేశభక్తులు మరి కొందరు రెచ్చి పోవడం ప్రభుత్వానికి అలజడి కలిగించింది. వీటికి ఎలాగైనా స్వస్తి చెప్పాలని బెంగాల్ గవర్నర్ సంక ల్పించాడు. ఈ సంకల్పాన్ని పురస్కరించుకొని ప్రభుత్వానికి - ప్రజలకు మధ్య ఏదో ఒక విధంగా ఒప్పందం కుదర్చడానికి బెంగాల్ గవర్నరుకు - చిత్తరంజన్‌దాసుకుమధ్య బ్రిటీష్ వారు సమావేశం ఏర్పాటు చేశారు. హింసాయుత చర్యలను రాజకీయ సాధనంగా వుపయోగించరాదని తెలియజేస్తే దీనిపై ఒక బహిరంగ ప్రకటన చేయవలసిందిగా దాసుని, గవర్నరు కోరాడు. చిత్తరంజన్ దాస్‌కి హింసాయుత విధానాలంటే నమ్మకం లేదు. శాంతియుతంగా కృషి చేస్తే ఈ రోజు కాకుంటే రేపైనా స్వరాజ్యం సాధించవచ్చని అతని అభిప్రాయం. అప్పుడు ఆయన ఇలా ప్రకటన చేశాడు. "రాజకీయ రంగంలో హింసా యుత విధానాలను అవలంబించడం పొరపాటని నేను గతంలో చాలాసార్లు స్పష్టం చేశాను. ఇప్పుడు కూడా



అదే చెబుతున్నాను. దౌర్జన్య విధానం నాకు - నా పార్టీకి నచ్చదు. రాజకీయంగా ఇది మన అభివృద్ధి నిరోధకం. అంతే కాదు. మన మతాలు బోధించిన అంశాలకు కూడా ఇది విరుద్ధమే. హింసా విధానం వల్ల మనం స్వరాజ్యం సాధించలేము. అందువల్ల హింస మన దేశంలో రాజకీయ ఆయుధంగా ఎన్నడూ ఉపయో గించరాదని నా కోరిక. అలాగే ప్రభుత్వం దౌర్జన్య విధానాలను అవలంబించకూడదని నేను ఎన్నోసార్లు స్పష్టం చేశాను. ప్రభుత్వం అణచి వేసినంత మాత్రాన రాజకీయోద్యమం అణగారదు. మరింతగా విజృంభిస్తుంది. అందుకే యురోపియన్లకు నా సలహా ఏమిటంటే మమ్మల్ని మీరు అపార్థం చేసుకోకండి. మీ దౌర్జన్య విధానాలను ప్రభుత్వం బలపర్చుతూ వుంటే మా రాజకీయ జీవితంలో హింస తలెత్తుతూ వుంటుంది. అలా హింసాయుత విధానాలకు మేము దిగే పరిస్థితులు కల్పించకండి. ఈ విజ్ఞప్తి చిత్త రంజన్‌దాస్ చేయగానే ఇటు భారతీయులలో, అటు బ్రిటీష్ వారిలోను కూడా కొంత మార్పు కలి గించింది.

చిత్తరంజన్‌దాస్ విజ్ఞప్తి ఇప్పటికీ ఆచరణీయమే గదా!

సేకరణ:; జె. లలితాదేవి

''ఎందుకూ?''

''దెయ్యం పొగగా మారాక అందులోకి పంపిం చెయ్యటానికి.''

''దిగులు పడకు. సిగరెట్‌లోకి చేర్చేస్తాను.''

''పీల్చినపుడు ఆ దెయ్యం మీ గుండెల్లోకి వెళ్ళిపోతే?''

''నేను గుండెలు తీసిన బంటుని.''

''బంటు అనే మిమ్మల్ని కాపలాకు కూర్చో బెట్టారా?''

''విసిగించకు రాధా — కోపం వచ్చేస్తుంది.''

''మీరు అలిగితే చూడాలని వుందండీ!''

''కోపం అంటే అలక కాదు.''

''అలక కోపం అవుతుందా?''

''కాదు. కోపం వచ్చాకే అలకబూనుతారు.''

''మీకు కోపం వచ్చిందిగా — అలగ కూడదూ?''

''నా కింకా కోపం రాలేదు.''

''ఎప్పుడొస్తుంది?''

''దెయ్యం వచ్చాక''

''దెయ్యం ఎప్పుడు వస్తుంది?''

''నేను విజిల్ వేసినప్పుడు''

''అందుకా మీరు పోలీస్ విజిల్ తెమ్మకుంది!''

''అవును''

''మీరు మామూలుగా ఈల వెయ్యలేరా?''

''నాకలాంటి అలవాట్లు లేవు''

''నేను వెయ్యనా?''

''నువ్వు ఈల వెయ్యలేవు''

''చూద్దామా?''

''ఓ! పందెం!''

''రాధ కుడిచేతి బొటన వ్రేలిని చూపుడు వ్రేలిని చుట్టచుట్టి, నోట్లో పెట్టుకుని సయ్‌మని కూసినట్లు ఈల వేసింది! ఇదెక్కడి రౌడీ పిల్లరా అని నేను ఆశ్చర్యపోతోంటే, రెట్టించిన ఉత్సాహంతో మళ్ళీ మళ్ళీ ఈల వేసింది. వాళ్ళు మండి, నేనూ ఈల వెయ్యటానికి ప్రయత్నించి, రాకపోయే సరికి పోలీస్ విజిల్ నోట్లో పెట్టుకుని గట్టిగా వూదాను!

ఒక్కసారిగా కాంపౌండ్‌లోని ఇళ్ళ తలుపులు తెరుచుకున్నాయి. బిలబిల లాడుతూ, టార్చిలైట్లు వెలిగించి బయటికి వచ్చారు మిత్రోత్తములు!

''ఏమిట్రా విజిలేశావు-దెయ్యం వచ్చేసిందా?'' అన్నారు.

రాధ మోచేత్తో ఒక్క పోటు పొడిచింది!

అప్పుడు చూశాను నేను దెయ్యాన్ని-జువ్వి చెట్టు దగ్గర!

జువ్వి చెట్టు నీడల్లో, నీడలా తెల్ల చీర కట్టుకుని, జుత్తు విరగ బోసుకుని, మసక మసకగా కనిపించింది దెయ్యం!

''అదిగో బావి ప్రక్కగా-అవధాని వాళ్ళ వంటింటి దగ్గర-జువ్వి చెట్టు నీడల్లో'' అని గట్టిగా డాబాపై నుండి కేక పెట్టాను.

''రాత్రి పూట నీడలెలా పడతాయి? నాకేం కనబడటం లేదు'' అన్నారు సుధాకరరావు.

''ఎవడో దొంగై వుంటాడు. ముందుకు రారా దొంగ వెధవా!'' అన్నాడు రామారావు.

''దొంగ అయితే నీ ముందుకి వచ్చి నుంచుం టాడ్రా'' అన్నాను.

''సరే, దొంగ అయితే పారిపోతాడు కాబట్టి వీడెవడో దొరై వుండాలి. దొర అయితే మనకేం పని! పోదాం పదండ్రా-నిద్ర కాస్త పాడయింది'' అన్నాడు శాస్త్రి ఆవులిస్తూ!

వాళ్ళంతా వెళ్ళిపోనుద్యుమిస్తోంటే, గట్టిగా అరి చాను'' దొంగ కాదురా-దెయ్యం''

''స్రబావ్ అరచి గీ పెట్టకు. దొంగ కాదన్నావు



## బెజవాడా!

బెజవాడా! ఎడతెరిపి లేకుండా నీవు అమ్ముకుంటున్న రంగు రంగుల స్వప్నాలు అప్పుడప్పుడూ సాయుధమై సమర సన్నద్ధమవుతుంటాయి.

తడి తడి జల్లులు, వర్షపు పరదాల వెనుక శ్మశానానికి పోతున్న 'స్వాప్నికుడి' వేలాడుతున్న ముఖం నా కళ్ళ ముందెప్పుడూ కదలాడుతూనే వుంటుంది. అతనికి పువ్వులు చాలవు నీ స్వప్నాల్ని మించిన తురాయిలు కావాలి. నాకు తెల్సు అతడ్ని నీ యాంత్రికతా కరకు కాలి గిట్టలతో నిర్దాక్షిణ్యంగా తొక్కి వంపేశావని!

విశాలంగా పరుచుకుని కల్చర్ కుష్ఠు వాసనలు కొడ్తున్న నీ భవనాలు, మంచు దుప్పట్లు కప్పుకుని చలిలో ముద్దుకు పడుకున్న కప్పులేని గుడిసెలు, నీ గోడలు కూలి వజ్జవుతున్న పేవ్‌మెంట్ బతుకులు, నేనొదిలేసిన నా చిన్నప్పటి పల్లెను గుర్తుచేస్తున్నాయ్, నేను బతకాల్సిన కారణాన్ని అలాగే నేను చచ్చి పోవాల్సిన అవసరాన్ని ఎత్తి చూపిస్తు చూపిస్తున్నాయ్.

బెజవాడా! నీవెప్పుడూ నవనవలాడే గాయానివే,
బెజవాడా! నీవెప్పుడూ నెత్తురొలికే గేయానివే

నీ రద్దీ రహదార్లంట కదలి పోతున్న ఆడపిల్లల జాకెట్ల ఉబ్బెత్తుల్ని వాడి చూపులు ఆకలిగా తడుముతున్న వేళల్లో, నీ సిమెంట్ రోడ్ల మొగదల శిలై నిలబడ్డ 'లెనిన్' నీ బిజీ బిజీ బిజినెస్ కూడలి వైపు వేలెత్తి చూపిస్తూనే వుంటాడు. కుళ్ళిన నరాల్లో ప్రవహించే నెత్తుర్లాంటి నీ కాల్వలు, కాల్వ వొడ్డులు ఎప్పుడూ రద్దీనే వచ్చిన శవాల్తో! వస్తున్న శవాల్తో!

క్రమేపీ ఆకాశం కూడా శిథిలమై పోతుంది
అయినా నీవింకా రంగు రంగుల స్వప్నాల్ని అమ్ముకుంటూనే వుంటావ్!
బెజవాడా! ఓ నా బెజవాడా!
నీవొక ముఖ రోగివి, నీవొక కలల బేహారివి,
అయినా నీవు నా సాయుధ స్వప్నానివి
నేనధిగమిస్తున్న చిర ప్రపంచానికి
నీవొక మైలురాయివి, స్థిర లక్ష్యానివి!

(ఓ బెంగాలీ కవిత ఇన్స్పిరేషన్‌తో)

— అనామకుడు

కాబట్టి వెళ్ళిపోతున్నాం. దెయ్యం అని అంటే ఒప్పుకోము. మొన్ననే కదరా దెయ్యాలు లేవని అందరితో గట్టిగా దెబ్బలాడావు'' అన్నాడు రామారావు.

నేనేం మాట్లాడలేక పోయాను!

''ఆలోచించి చెప్పరా. ఇంతకీ అది దొంగా-దెయ్యమా?''

''నాకు తెలీదు'' అన్నాను.

''సరే, ఎక్కడో సరిగ్గా చెప్పి ఏడు.''

''అదేరా, అవధాని వాళ్ళ వంటింటికి దగ్గర్లో''

''మా వంటింటికి దగ్గర్లో దెయ్యాలు వుండటానికి వీల్లేదు'' అన్నాడు అవధాని.

''ఎందుకూ?''

''వాళ్ళుంటే వేరే దెయ్యాలు దేనికని!'' అన్నాడు అమృతం.

''నో జోక్స్ ప్లీజ్'' అన్నారు సుధాకరరావు.

''ఇంతకీ మీ వంటిల్లు ఎక్కడ?'' శాస్త్రి అడిగాడు.

''వుండు. మా ఆవిడని అడిగి చెబుతాను'' అన్నాడు అవధాని.

''వంటిల్లెక్కడుందో చెప్పటానికి కూడా మీ ఆవిడ పర్మిషన్ కావాలిట్రా?''

''పర్మిషన్ కాదు. ప్లాన్ వ్యూలో తెలిసినా, ఎలివేషన్‌లో అంతుబట్టక! పోనీ నీకు మా వంటిల్లెక్కడుందో తెలుసా?'' ఛాలెంజ్ చేశాడు అవధాని.

''తెలీకేం! వరండా, హాలు దాటగానే వంటిల్లు వచ్చేస్తుంది'' అన్నాడు రామారావు.

''ఇదిగోనండీ! ఇటువేపు-బావి దగ్గర-జువ్వి చెట్టుని అనుకుని'' మళ్ళీ గట్టిగా అరిచాను.

''స్ట్రబావ్! నీకేమైనా బుర్ర వుందీ? అవధాని వాళ్ళ వంటిల్లు జువ్వి చెట్టుని అనుకుని వుందా? పైగా నువ్వేమో మీ ఆవిడతో డాబాపై వెన్నెట్లో వీర విహారాలు చేస్తుంటే, మేమంతా దెయ్యాల పాలబడాలా? ముందు నువ్వు దిగిరా. అంత వరకు మేము కాలు కదపం!- అది దెయ్యంకానీ, మోహినీ పిశాచం కానీ!''

''మోహినీ పిశాచం అని మాంచి గ్యారెంటీ యిచ్చారంటే నేను ముందుకురుకుతాను'' అన్నాడు అమృతం.

''పిశాచాలు కూడా నిన్ను ప్రేమించవు.''

''మాటలు జాగర్తగా రానివ్వు.''

''కొట్టు కోకండ్రా'' గట్టిగా కేక పెట్టాను.

''అరుపు మాని, ముందు నువ్వు మేడ దిగు'' గద్దించింది సభ.

ఈలోగా ఆడంగులంతా పోగయ్యారు. రచ్చ-రభసగా, రభస-రాద్ధాంతంగా మారిపోయింది.

టార్చి లైట్ అందుకున్నాను. వెలగ లేదు. రాధ కిలకలా నవ్వి పోలీస్ విజిల్ నోట్లో పెట్టుకుని గట్టిగా వూదింది. అందరూ అటెన్షన్‌లోకి వచ్చి, అంగలతో పెద్ద పెట్టున ముందుకు అడుగులు వేస్తుంటే కర్ర పట్టుకుని, డాబా దిగి వారి పక్కన చేరాను.

టార్చి లైట్ల వెలుగులో దెయ్యం పట్టుబడింది! దెయ్యం పట్టినట్లుగా నిలచి, హఠాత్తుగా మా పనిమనిషి వరాలు రూపు దాల్చింది!

''నువ్వెందుకే యిక్కడున్నావు?'' గద్దించింది సభ.

''అది రాధమ్మ పనిమనిషి వరాలు కాదు. ఆ రూపం ధరించిన కామినీ పిశాచం!''

''అఘోరించావు. అది రాధమ్మ పనిమనిషే!''

''గిల్లి చూద్దామా?''

''గిల్లకండి బాబోయ్! నేను రాధమ్మ పనిమనిషినే!'' అంది దెయ్యం.

''నేను నమ్మను'' అన్నాడు అమృతం-వాడికింకా ఆశ చావలేదు.

''ఇక్కడ ఎందుకు కూర్చున్నావు?'' కళ్ళు ఎర్ర జేశారు సుధాకర్రావు.

''రాధమ్మ గారు కూర్చోమన్నారు!''

''అవును. ఆవిడెందుకు కూర్చుంటుంది?''

''కాదండీ, నన్ను యిక్కడ కూర్చోమని అన్నారు''

''ఎందుకూ?''

''దెయ్యమవటానికి''

''ఇక్కడ కూర్చుంటే దెయ్య మవుతారా?'' అన్నాడు రామారావు.

''అసలు నీకెందుకు దెయ్య మవుదామని అనిపించింది?'' అని అడిగాడు శాస్త్రి.

''మొయ్యండ్రా నోర్లు! ఇది దెయ్యం కాదు. ఇదేమిటో నాకు తెలిసిపోయింది!'' అన్నాడు అవధాని.

''ఏమిటంటావు?''

''ఇది సుబ్బారావుగాడి పబ్లిక్ ప్రణయ కలహం!''

''దెయ్యంతోనా?''

"ఛీ ఛీ! వాళ్ళావిడతోనే!"

"మరి దెయ్యం?"

"ఇది మధ్యస్తం చేస్తోంది"

"ప్రణయ కలహాల్లో దెయ్యాల్ని మధ్యస్తం పెట్టవచ్చునన్న సంగతి నాకిప్పుడే తెలిసింది!"

వెర్రి వెధవలా నేను నిలబడిపోతే, నిరాంగవలా రాధ డాబాపై నుండి సమాధాన మిచ్చింది. "మరేం చేస్తాం అన్నయ్యగారూ-ఇక్కడ రాయుంచలూ, రామ చిలకలూ లేవు కదా" అని.

అవధాని భార్య వత్తాసు పాడేసింది. "ఇది ప్రణయ కలహం కావచ్చు-పబ్లిక్‌న నడచివుండ వచ్చు! సనిమనిషి మధ్యస్తంగా వుండవచ్చు! అవుతే మీ పాడు రిహార్సల్స్‌ని మాన్పించి, అర్ధరాత్రి రోడ్లో మీరు దెయ్యాల పాలబడకుండా, మీకు మంచి గుణపాఠంలా పనిచేస్తుంది!"

"నీకు ముందుగానే చెప్పిందేమిటి ఆవిడ?" అన్నాడు అవధాని.

"నాకు ముందుగా చెప్పి వుంటే, నేనూ కూర్చుని వుండేదాన్ని బావి దగ్గర! పదవే సరాలూ! నువ్వు నిజంగా రాధమ్మ సరాలు మూటవే!" అంటూ పనిమనిషిని పొగడి పాత చీర యిస్తానని ప్రామిస్ చేసి కదలి వెళ్ళారు ఆడంగులందరూ!

* * *

బామ్మగారి నుండి ఉత్తరం వచ్చింది. కారణాంతరాలవల్ల తను రాలేదుట. "ఫలికొండ రంగడి" తిరునాలకి తప్పక రమ్మని రాధ వ్రాసిన ఉత్తరమూ అందిందిట. తిరునాలలకి, జాతర్లకి వెళ్ళటం విళ్ళిద్దరి హాబీలుట! తనిప్పుడు రాలేక పోతోంది కాబట్టి, నేను రాధని తప్పకుండా తిరునాలకి తీసుకు వెళ్ళాలట! అటు తరువాత నా పి.యస్.కి సమాధానమిస్తూ, "రాధని, సీతా అని ఎందుకు పిలుస్తానని అడిగావు. చిదిమి దీపం పెట్టుకోవాల్సిన అందం దానిది. అంద చందాలకి పేరుగొన్నది సీతాదేవి. ఆమె అందం ఊహకి అతీతం. అందుకే 'సీతారత్నం-ఊహాతీతం' అన్నారు. నా మనమరాలు అంతటి అందగత్తె కాబట్టి దాన్ని నేను ముద్దుగా సీతా అని పిలుచుకుంటాను. అలాంటి సౌందర్యరాశిని నీ చేతుల్లో పెట్టినందుకు దాన్ని సీతలా అష్టకష్టాలు పాలుజెయ్యక పువ్వుల్లో పెట్టి చూసుకో. ఈ కళా సమితులు, నాటకాలు మానేసి చిలకా గోరింకల్లా వుండకూడదూ?" అని వ్రాసింది.

మండి పోయింది నాకు!

మండి పోదూ మరి?-నా పేర వచ్చిన ఉత్తరాన్ని రాధ చింపి చదవటమూ, అందునా ఆఖరి నాలు గైదు వాక్యాలని పదే పదే గట్టిగా చదివి వినిపించటమూ చూస్తుంటే చిర్రెత్తుకొచ్చింది. బామ్మగారికి ఈవిడ అంద చందాలు తెలిసి వచ్చాయి గానీ, మాట సదుపు-చూపుల ఊపు తెలుసా? నేనీవిడని కష్టాలపాలు జేస్తున్నానా-నన్నీవిడ నంజుక తింటోందా? ఈ సీతారత్నం చేష్టలు సైతం ఊహకి అతీతం అని బామ్మకి ఎలా తెలియజేసేది?

"ఫలికొండ రంగడి" తిరునాలకి వెళ్ళక తప్ప లేదు-తిరునాళ్ళు, జాతర్లు అంటే నా కెంతటి విసుగున్నా.

చైత్ర మాసం. ఉత్సవం జోరుగా సాగుతోంది. ఎటు చూసినా కోలాహలం. అసుర సంధ్యలో గుడి గోపురం మిల మిల లాడుతూ మెరసి పోతోంది. జనులు గుంపులుగా ఆలయ ప్రాంగణంలో తచ్చాడుతున్నారు. ఒక్కోసారి గట్టిగా "ఫలికొండ రంగా" అంటూ కేకలు వేస్తున్నారు. రాధ భక్తితో ప్రసాదం అందుకుని బయటకు నడచింది. వేగంగా రంగుల రాట్నం వేపుకి నడుస్తోంది. ఎక్కి కూర్చుందాం


దీపావళి శుభాకాంక్షలతో

ఫోన్స్:- ఆఫీసు: 73456, రెసిడెన్స్: 63739, 66482

# షా అమీచంద్ తారాచంద్ అండ్ కం.,

పోస్టు బాక్స్ నెం. 120, నందిపాటివారి వీధి,

విజయవాడ - 520 001

"AMIR" బ్రాండ్ ఎన్వలప్స్, ఫైల్స్, విజిటింగ్ కార్డులనే ఎల్లప్పుడు ఉపయోగించండి

బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బల్లార్‌పూర్, యమునానగర్

Sister Concern:

అమీచంద్ పేపర్ కంపెనీ,

లలిత్ ఎంటర్‌ప్రైజెస్.

లంటుందేమిటో ఖర్మ!

హఠాత్తుగా ఆగిపోయి "రాధా" అన్నాను.

ఏమిటన్నట్లు చూశాయి-వాలారు జవరాలి నీలాల చూపులు.

"అటు చూడు" ఆవేగంగా ఎడ్లబండ్లన్నీ విశ్రమించిన స్థలాన్ని చూపెట్టాను.

"ఏమిటక్కడ?" అంది.

"ఆ చివరి బండివాడిని చూడు వాడు బండి వెంకన్నలా వున్నాడు"

"అవుతే ఏమిటి?"

"ఏమిటా?" కోపంగా అన్నాను, "ఆ రోజు బండి వెంకన్న దెయ్యం అన్నావుగా. దెయ్యం కాదంటాను నేను. చూడు, వాడే వీడు-వీడే వాడు"

"ఏమిటండీ ఏమైంది మీకు?" జాలిగా చూసింది రాధ నా వైపు.

"నాకేమీ అవలేదు. నీ బుర్రే పని చెయ్యటంలేదు. ఆరోజు రాత్రి పల్లె నుండి నన్ను తీసుకవచ్చిన వాడు వీడే!"

"అయితే ఏమిటంటారు?"

"వాడు దెయ్యం కాదంటాను"

"సరే! వాడు దెయ్యంకాదు. మరి వీడు?"

"వీడూ దెయ్యంకాదు"

"సరే, వాడూ వీడూ యిద్దరూ దెయ్యాలు కారు"

"నీ మొహం! ఇద్దరూ ఒకరే"

"ఇద్దరు ఒకరెలా అవుతారండీ?"

"వాడే వీడు! - వీడే నాకు లిఫ్ట్ యిచ్చాడంటాను"

"అలాగే మహానుభావా! అయితే ఏం చేస్తావంటారు?"

"వెళ్లి అడిగి వస్తాను"

"ఏమని?"

"వాడు, వాడేనా అని"

"వాడు, వాడు కాక మరెవడవుతాడండీ!"

"నీకు బుర్రలేదు! వాడి పేరు వెంకన్న అవునా కాదా? నాకు ఫలానా రోజున వాడు లిఫ్ట్ యిచ్చాడా లేదా అని"

కిసుక్కున నవ్వింది రాధ! "ఇందాకే కదండీ వాడే వీడని ఖచ్చితంగా చెప్పారు. మళ్లీ యిప్పుడు డౌట్ దేనికీ? సరే, రథోత్సవం వేళ అయింది. అటు వెళ్లి, తిరిగి వస్తున్నప్పుడు వాడితో తీరిగ్గా కబుర్లు వేసుకొందాం-ఏం?" అంది.

పరుగు పరుగున వాడి దగ్గరకు వెళ్లాను. "ఒరే అబ్బీ, నేను నీతో మాట్లాడాలి. రథోత్సవం అయ్యేదాకా వుండు. అందాకా ఈ రెండు రూపాయలు వుంచు" అని చెప్పి తిరిగి వచ్చాను.

రాధ చెయ్యి పట్టుకుని రథోత్సవం వేపుకు అడుగులు వేశాను.

"ఫరి కొండరంగా" అంటూ కేకలు!

శంఖనాదాలు.

బాజాలు.

భజంత్రీలు!

రథం కదిలింది.

జనాలు-తోపిడి-కేకలు!

హఠాత్తుగా రాధ చెయ్యి నా చేతిలోంచి విడిపోయిది! క్షణంలో వేరయ్యాం. తోపిడిలో తనోవేపు, నేనో వేపుగా విడిపోయాం!

అరగంట వెతికాను తనకోసం.

ఆఖరుకి, రంగులరాట్నం దగ్గిర కళ్లనీళ్ల పెటుక్కుని చెరుకుగడ తింటూ కనిపించింది! చధామడా తిట్టేశాను. అందుకే ఇలాంటి దొమ్మిలో జొరబడకూడదన్నాను. కళ్లనీళ్లు తుడుచుకుని తాపీగా చెరుగుగడ తినటం మొదలెట్టింది. అదిలాగి అవతలికి విసిరేసి, చెయ్యి పట్టుకొని వేగంగా నడుస్తూ, ఎడ్లబండ్లన్నీ విశ్రమించిన స్థలాన్ని చేరుకున్నాను. ఆఖరు బండి దగ్గరకు నడిచాను.

"చూడబ్బీ, నీ పేరేమిటి?"

"వెంకన్నండీ"

రాధ వేపు గర్వంగా చూస్తూ, వాడితో "నేను నీకు గుర్తున్నానా?" అన్నాను.

"ఎందుకు లేదు బాబయ్యా, యిప్పుడే కదా రెండు రూపాయలిచ్చారు" అన్నాడు.

"అదికాదు. ఇంతకు మునుపు నువ్వు నన్ను చూడలేదా?"

"లేదయ్యా!"

మర్చిపోయాడేమో! నెమ్మదిగా అడిగాను "మీ ఊరు ఖాతిరి కదూ?"

"అవునయ్యా"


"మీ మేనమామ ఊరు పామిడి కదూ?"


"మీ కెట్టా తెలుసు బాబయ్యా!" అంటూ ఆశ్చర్యపోయాడు.

"ఇప్పుడు సరిగ్గా గుర్తు చేసుకో. దాదాపు నెల క్రితం రాత్రి పది దాటాక నువ్వు నన్ను బండ్లో ఎక్కించుకుని టౌన్ దాకా రాలేదూ?"

"లేదయ్యా! నేను పామిడికి పోయి సంవత్సరం దాటిపోయింది!"

ఇప్పుడు ఆశ్చర్యం నా వంతైంది! అన్ని గుర్తులూ సరిగ్గానే వున్నాయి. మరి తను పామిడికి వెళ్లలేదంటాడేమిటి? తను నన్ను ఎడ్ల బండ్లో



ఎక్కించుకున్నావని చెబుతాడనీ, టౌన్ దగ్గిర నేను దిగిపోయాక, బండిని ఎటువేపు తీసుకవెళ్లాడనీ అడగాలన్న నా ప్రశ్న-ప్రశ్నగానే మిగిలిపోతోంది!

రాధ అందుకుంది, "చూడబ్బీ, నీకు అన్నతమ్ములున్నారా?"

"తమ్ముళ్లు లేరమ్మా. ఒక అన్న వుండేవాడు."

"ఉండేవాడా? అంటే అతనిప్పుడు..." రాధ సందిగ్ధంగా ఆగింది.

బండివాడు తలవంచుకుని సమాధానం యిచ్చాడు, "వాడిప్పుడు లేడమ్మా! పోయిన సంవత్సరం పామిడి నుండి బండి తోలుకొస్తుంటే లారీ గుద్దేసింది! రోడ్లోనే ప్రాణాలు పోయాయి!"

ఉద్వేగం ఎగదన్నుకొస్తుంటే అడిగాను, "వాడి పేరేమిటి?"

"వెంకన్న బాబయ్యా! వాడు పెద వెంకడు, నేను చిన వెంకడిని. మా అయ్య యిద్దరికీ ఆ ఏడుకొండలాడి పేరు పెట్టాడు- ఇద్దరం ఒకే మాదిరి వుంటే" నా తల తిరిగిపోయింది!

నేను వింటున్నదీ చూస్తున్నదీ కలో, నిజమో అర్థం కావటంలేదు!

"ఎందుకు బాబయ్యా, ఇవన్నీ అడుగుతుండారు?"

"ఏమీలేదులే" అంటూ రాధ హ్యాండ్ బ్యాగ్‌లోంచి ఓ అయిదు రూపాయలు తీసి వాడి చేతిలో పెట్టింది. తరువాత నా చెయ్యి పట్టుకుని "పోదాం- పదండి" అంది.

"బాబయ్యా, బండి కట్టాలా?"

"వద్దులే, స్కూటర్లో వచ్చాం" అంటూ బలవంతాన నన్ను అవతలికి లాక్కెళ్లింది రాధ.

స్కూటర్ చేరుకున్నాం. చేతిలోని కొబ్బరికాయని, పూలనీ స్కూటర్ బాక్స్‌లో వేశాను. నా తల ఎందుకో తిరిగిపోతున్నట్లుగా వుంది. హేతువాదానికి అందని ఈ సమస్య, మనస్సుని అల్లకల్లోలం చేస్తోంది. ఒక్క తాపుతో స్కూటర్‌ని స్టార్ట్ చేశాను. ఎక్కి కూర్చోమని రాధకేసి చూశాను. అప్పుడు రాధ నవ్వింది.

నన్ను చూసి-నా కలవరం చూసి-దరహాస చంద్రికలు వెల్లి విరిసేలా కిసుక్కున నవ్వింది.

బుర్రలో ఒక మెరుపు!

హఠాత్తుగా స్కూటర్ ఆపి, "ఇప్పుడే వస్తాను-వుండు" అని రాధతో చెప్పి, వెనక్కి పరుగుతీశాను.

జన సముదాయం. తోసుకుంటూ పరుగుతీస్తున్నాను. నా మనసులో నవ్వుతున్న రాధ మెదలుతోంది! రథోత్సవ సమయంలో తప్పిపోయిన రాధ గుర్తుకు వస్తోంది! అల్లరి రాధ-ఆకతాయి రాధ! ఖచ్చితంగా ఇది ఆమె చిలిపి చేష్టే! తను కావాలనే తప్పిపోయింది. బండివాడికి ఏమని మాట్లాడాలో కోచింగ్ యిచ్చింది. బ్రైబ్ కూడా చేసి వుంటుంది!

ఇప్పుడు పరిష్కారం తేలికే! బండి వెంకన్నని కలుసుకుని, రాధ వాడికెంత ముట్టజెప్పిందో కనుక్కుంటే గెలుపునాదే!- రొప్పుతూ ఎడ్లబండ్లు విశ్రమించిన స్థలాన్ని చేరుకున్నాను.

అటూ, ఇటూ కలయజూశాను.

బండి లేదు! బండి వెంకన్నా లేడు!

వెంటనే జారుకున్నాడా? గిరాకీ ఏమైనా తగిలి బండి కట్టుకుని వెళ్లిపోయాడా? లేక మళ్లీ మాయమయ్యాడా?

ఏం చేయాలో పాలుబోలేదు!

అలానే నిలుచుండిపోయాను అయిదు నిముషాలు.

చల్లని హస్తమొకటి, నా చేతిని పెనవేసుకుంది. తిరిగి చూశాను.

నవ్వుతున్న రాధ! - కాదు ఈ సంఘటనని ఊహాతీతం చేసిన సీతారత్నం! ●

